# తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు ముఖాముఖి







- పిల్లల భవిష్యత్ కార్యాచరణపై చర్చ
- పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలి
- విద్యార్థులకి అధికంగా డబ్బులు ఇచ్చి బద్ధకస్తులుగా చేయకండి
- వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం
- పాల్గొన్న మండల విద్యాధికారి ఎం.శ్రీధర్
- ఆచార్య కూరేళ్ళ విఠలాచారి

**భువనగిరి జిల్లా బ్యూరో చీఫ్, జూలై 15(తీన్మార్ న్యూస్):**

ఉపాధ్యాయులు - విద్యార్థుల తల్లిదండ్రులకి ముఖా ముఖి కార్యక్రమాన్ని రామన్నపేట మండలం, వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి ఎం.శ్రీధర్ హాజరై మాట్లాడుతూ పిల్లలకి చెడు వ్యసనాలకు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, పిల్లలకి డబ్బులు అధిక మొత్తం లో ఇచ్చి, వారిని డబ్బు విలువ తెలియకుండా బద్ధకస్తులుగా తయారు చేయవద్దని తెలియజేశారు. పిల్లలకు విద్యావసరాలకు కావలసిన వస్తువులు అన్ని ఎప్పటికప్పుడు వారికి అందజేయాలని, ప్రభుత్వం కూడా వారికి కావలసిన ఒక్కిలోక్కటి సుమారు 90 రూపాయలు విలువ చేసే నోట్ బుక్ లు కూడా అందజేస్తున్నామని, వారికి కావలసిన ఇతర వస్తువులు అందజేసి వారి విద్యకి ప్రోత్సహించాలని తెలియజేశారు.

**ఆచార్య కూరెళ్ళ విఠలాచారి..**

ఈ కార్యక్రమానికి కూరెళ్ల విఠలాచారి పాల్గొని, విద్యా ర్థులు భవిత్యత్ అంత ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల చేతుల్లోనే ఉన్నదని, వారికి సమాజం పట్ల గౌరవ మర్యాదలు తో కూడుకున్న సంస్కారాలు నేర్పించాలని, అప్పుడే వారికి సమా జం మీద మంచి అవగాహన తెచ్చుకుని, జీవితం గడుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం.శ్రీధర్, నోడల్ ఆఫీసర్ జి.సురేష్ రెడ్డి, సామాజిక వేత్త, అభినవ పోతన, మధుర కవి, సుదితిలకం, నల్లగొండ కాళోజీ, ఆచార్య కూరేళ్ల విఠలాచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎ.సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాస్ రెడ్డి, వై.రవి కుమార్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, డి.ఉమా మహేశ్వర రెడ్డి, కే.నర్మద, పి.వెంకటేశ్వర్లు, బాలాజీ, ఎ.వెంకటేశ్వర్లు, శోభ, సరోజ, యాదగిరి, సైదులు, సర్నేనిగూడెం ఉప సర్పంచ్ శోభన్ బాబు, ఎంపీటీసీ లక్ష్మమ్మ, తలిదండ్రులు సత్తయ్య, నీల మహేశ్వరి, భాగ్య, మమత, అయిలమ్మ, మాధవి, రూపని వెంకటేష్, రాజు, మల్లేష్, వెంకటేష్, ఆశా కార్యకర్తలు నకిరేకంటి సుమలత, సరిత, సుగుణ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక సమస్యలపై స్పందించండి

- కందుల హనుమంతు, బావుండ్లపల్లి బాలరాజు



**రామన్నపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):**

మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశంలో కందుల హనుమంతు భావనపల్లి బాలరాజు పాల్గొని మాట్లాడుతూ చాకలి కుంట నుండి హాస్పటల్ వరకు వరద కాలువ నిర్మాణం చేయాలని ఎన్నిసార్లు విన్నవించిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు సిసి రోడ్లు అన్ని వీధులలో పూర్తి చేయాలి కృష్ణ వాటర్ వృధాగా పోతుంది రామన్నపేట పట్టణంలో దానిని అరికట్టాలి అన్ని ఇండ్లకు కృష్ణ వాటర్ పైప్లైన్ ఇవ్వాలని, బీసీలకు ఇచ్చే లక్ష రూపాయల గృహలక్ష్మి ద్వారా ఇచ్చే ఇండ్లకు రుణమును గ్రామపంచాయతీ సభల ద్వారా తీర్మానం చేసి ఇవ్వాలని, పట్టణంలో దళిత బంధు అమలు చేయాలి మహిళా సంఘాలకు త్వరగా రుణాలు ఇవ్వాలి అని చెప్పారు. ఈ సమావేశంలో గొరిగే సోములు, బావండ్లపెల్లి సత్యం, రాచాల రమేష్, మునికుంట్ల లేనిన్, పల్లె సత్యం, కుందూరు వెంకటేశం, ఆది మల్లేశం, వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి



**మక్తల్, జూలై 15(తీన్మార్ న్యూస్):**

నిడుగుర్తి ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మండల విద్యాధికారి మీ పిల్లల ప్రగతికి వేసిన తొలి అడుగే పేరెంట్స్, టీచర్ మీటింగ్ (పిటియం సమావేశం) మండల విద్యాధికారి వెంకటయ్య తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు వీరి మధ్య అవగాహన మెరుగుపరచడానికే ప్రతి నెల, మూడవ శనివారం తెలంగాణ విద్యాశాఖ ఆదేశానుసారం పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పిటియం) సమావేశమ ముఖ్య ఉద్దేశమని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. పిల్లల కార్యకలాపాలు, అభ్యాసం, ప్రవర్తన గురించి ఏవైనా అభిప్రాయాలు, సమస్యలలు, సమాచారం, ప్రశంసలను స్వేచ్ఛగా పంచుకోవడానికి వీలుగా ఈ పిటియం సమావేశాన్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారధిగా చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యేటట్లు తల్లిదండ్రులు చూడాలని వారికి ఉపాధ్యాయులు అప్పజెప్పిన హోంవర్క్ (గృహ కార్యం), సబ్జెక్టులకు సంబంధించిన అసైన్మెంట్ పనులను ఇంటి దగ్గర తప్పకుండా విద్యార్థులు చేసుకునేటట్లు తల్లిదండ్రులు చూడాలని ఈ సందర్భంగా వారు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే భాగంలో తెలంగాణ విద్యాశాఖ తొలిమెట్టు, ఇంటింట చదువుల పంట, మన ఊరు మనబడి, బాలసభ తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులతో పాటు సమాంతరంగా తల్లిదండ్రుల సహకారం ఉంటేనే విద్యార్థులలో సంపూర్ణ అభివృధి సాధ్యం అవుతుందని ఇరువురు ఒక జట్టుగా ఉండి ముందుకు వెళ్ళాలని అన్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి, ఎస్ఎంసి కమిటీ సభ్యులు నర్సింహులు, మక్బూల్ ఖాన్, ఉపాధ్యాయులు పద్మ, సునీత, వెంకటప్ప, సుజాత, సలాం, లియాకత్, ఆంజనేయులు, శ్రీనివాస్ లతో పాటు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు




**పెబ్బేరు, జూలై 15(తీన్మార్ న్యూస్):**

పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు కిష్టారెడ్డిపేట కు చెందిన ఎలమర్తి ఆంజనేయులు(33) ఈ నెలలో అనారోగ్య కారణంగా చనిపోయారు. ఇతనిపై ఆధారపడి భార్యతో పాటు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కుమారుడు జీవితం సాగించేవారు. కుటుంబ పెద్దను కోల్పోవడం వల్ల వారి జీవితం కూడా దుర్భరంగా మారింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం కావడంతో కిష్టారెడ్డిపేట శ్రీ వేణుగోపాల స్వామి ఆలయా కమిటీ సభ్యులు ఒక మంచి ఆలోచనతో ఆ కుటుంబానికి తమ వంతు సహాయం అందించాలనుకున్నారు. కమిటీ సభ్యుల సహకారంతో ఆ కుటుంబానికి రెండున్నర క్వింటాల్ల బియ్యాన్ని శనివారం అందచేశారు. చేసిన సహాయానికి భార్య సంతోషం వ్యక్తం చేస్తూ కమిటీ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారితో పాటు కమిటీ అధ్యక్షులు బోలెద్దుల రాముడు, ప్రధానకార్యదర్శి నాగరాములు, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దళితులు అభివృద్ధి చెందాలంటే ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి

- వర్గీకరణకు ప్రత్యామ్నాయంగా 20% రిజర్వేషన్ కై పోరాడాలి
- మాల మహానాడు సూర్యాపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలో రాష్ట్ర అధ్యక్షుడు మేక వెంకన్న







**సూర్యాపేట టౌన్, జూలై 15(తీన్మార్ న్యూస్):**

వర్గీకరణ దళితుల జీవితాలను మార్చే అంశం కాదని దళితులు నిజంగా అభివృద్ధి చెందాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి మాదిగ ఉపకులాల్లో అత్యంత వెనుకబడిన నిరుపేదలకు అందించాలని, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మేక వెంకన్న అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాల మహానాడు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్గీకరణకు ప్రత్యామ్నాయంగా మాదిగలకు పదిహేను శాతం రిజర్వేషన్ కు అదనంగా మరో 5 శాతం రిజర్వేషన్ మొత్తం 20% రిజర్వేషన్ కోసం పోరాడాలని ప్రైవేట్ లో రిజర్వేషన్ల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ రిజర్వేషన్ తో మాదిగ ఉపకులాల్లో అత్యంత వెనుకబడ్డ దళితులకు న్యాయం జరిగే లా 5% ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని తమిళనాడు చేస్తున్నట్లు చేయాలని తెలిపారు. రాష్ట్రంలో దళితులకు రావాల్సిన సంక్షేమ పథకాలు సరైన ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. దళిత బందులో 50% వాటాను కేటాయించి మాలలకు జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లో సంక్షేమ భవనాలు వేరు వేరుగా కేటాయించాలన్నారు. గృహలక్ష్మి పథకంలో ఎస్సీలకు 50 శాతం కేటాయించడంతోపాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఎస్సీలకు 50 శాతం ఇవ్వాలని కోరారు. అనంతరం సూర్యపేట జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా వల్లమల్ల ప్రకాష్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా మద్దూరి కుమార్, గౌరవ అధ్యక్షులుగా అనుమలపురి రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా కూరపాటి విజయ్, చందా దశరథ, ప్రధాన కార్యదర్శిగా బొప్పని రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలుగా చింతమల్ల జ్యోతి, సూర్యాపేట నియోజకవర్గం అధ్యక్షులుగా పోతురాజు రాంబాబు, జిల్లా యువత అధ్యక్షులుగా కోదాడ రాంబాబు, కార్యదర్శులుగా బొల్లెద్దు వెంకటేశ్వర్లు, బోల్లెద్దు మహేందర్, చిదెళ్ళ రాంబాబు లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఎడ్ల ముక్కంటి, మాజీ కౌన్సిలర్ అనుమలపురి రామకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకున్న శానంపూడి సైదిరెడ్డి

**దామరచర్ల, జూలై 15(తీన్మార్ న్యూస్):**



దామరచర్ల మండల పరిధిలోని కల్లేపల్లి గ్రామంలో కొలువై ఉన్న బంగారు మైసమ్మ తల్లిని హుజూర్నగర్ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవమైన కల్లపల్లి బంగారు మైసమ్మ తల్లిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ చైర్మన్ భాషా నాయక్, ఈవో గుజ్జుల కొండారెడ్డి, ఆయనను గౌరవ మర్యాదలతో సత్కరించారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు నిర్వహించాలి



**సూర్యాపేట టౌన్, జూలై 15(తీన్మార్ న్యూస్):**

ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటాలు నిర్వహించాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు తప్పెట్ల శ్రీరాములు మాదిగ తెలిపారు. శనివారం ఆయన నివాసంలో టిఎంఆర్పిఎస్ సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా పిడమర్తి మధు మాదిగ, పెన్ పహాడ్ మండల అధ్యక్షునిగా బొగ్గు రవి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శిగా కొండేటి సందీప్ మాదిగ ను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంద రోజుల్లో పార్లమెంటులో వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతానన్న బిజెపి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టే వరకు బిజెపి ప్రభుత్వంపై తాడోపేడో తేల్చుకొని సమయం ఆసన్నమైనదని కార్యకర్తలను సూచించారు. పదవులు తీసుకున్నవారు జాతి అభివృద్ధి కోసం పాటుపడుతూ గ్రామ పట్టణ కమిటీలు నిర్మించుకొని వర్గీకరణ అంశం కోసం పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు పుట్టల శ్రవణ్ కుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి బొడ్డు మన్సూర్ మాదిగ, టీఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మీసాల శివరామకృష్ణ మాదిగ, జిల్లా నాయకులు వల్దాసు రవి మాదిగ, చివేముల మండల అధ్యక్షులు ఎడవెల్లి రాము, జిల్లా కార్యదర్శి వల్దాసు శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు పాతకోట్ల రమేష్, సూరారపు నాగయ్య, బొస్కు మంగయ్య, కుశనపల్లి సైదులు, నల్లగొండ అరుణ్, ములకలపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కౌన్సిలర్ స్వాతి మహేష్



**భువనగిరి టౌన్, జూలై 15(తీన్మార్ న్యూస్):**

పట్టణంలోని 17 వార్డుకు చెందిన డొప్ప సత్తమ్మ బైక్ పై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు మరణించారు. విషయం తెలిసిన వెంటనే వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని కి పూలమాలవేసి, కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి, అంతక్రియలు ఖర్చుల కోసం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చెన్న మహేష్, 17వార్డు అధ్యక్షులు గాదే శ్రీనివాస్, వార్డు యూత్ అధ్యక్షులు కిరణ్, అనిల్, జగన్ రాము, హరిబాబు, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల వంట వార్పు కార్యక్రమంలో పాల్గొన్న బీర్ల ఐలయ్య



రాజపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి బీర్ల అయిలయ్య మద్దతు తెలిపి, వారి నిరసన కు ఆర్థిక సహాయం అందజేశారు. నిరసన లో భాగంగా నిర్వహించిన వంట వార్పు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడరు. గత కొద్ది రోజుల నుండి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాల పెంపు, పర్మినెంట్ చెయ్యాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని, రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. జివో నెంబర్ 60 ప్రకారం జీతాలు, ప్రమోషన్లు ఈ మొండి ప్రభుత్వం ఇవ్వటం లేదన్నారు. తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయనుకుంటే ఏ వర్గానికి లబ్ధి చేకూరలేదన్నారు. లేదన్నారు. తెలంగాణ వస్తే ధర్నా రాస్తారోకోలేవని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు రాష్ట్రంలో ఎక్కడ చూసినా రాస్తారోకోలు, ధర్నాలో ఉన్నాయని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు ఇచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నిమిలే మహేందర్ గౌడ్, బుడిగ పెంటయ్య, రంగా నరేష్, అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ భరత్ కుమార్ తిరిగి తీసుకురావాలి

- రాజపేట మండల ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ వినతిపత్రం అందజేత
- కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్



రాజపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

రాజపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చక్కటి విధులు నిర్వహించినటువంటి డాక్టర్ భరత్ కుమార్ వలిగొండ ప్రాథమిక ఆసుపత్రికి ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది వారిని వెంటనే రాజాపేట మండల ప్రభుత్వాసుపత్రికి తిరిగి తీసుకురావాలని రాజాపేట మండల ప్రజా ప్రతినిధులు మరియు మండల ప్రజలు ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ వినతి పత్రం అందజేశారు. గత సంవత్సర కాలంగా ప్రభుత్వ ఆసుపత్రికి జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి మండల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ఇక్కడి వ్యాధిగ్రస్తులను సొంత కుటుంబ సభ్యుల వలె చూసుకుంటూ చక్కటి వైద్యం అందించి డాక్టర్ గా విధులు నిర్వర్తించినటువంటి డాక్టర్ భరత్ కుమార్ కొందరు అగ్రకుల రాజకీయ నాయకులు మరియు అతడు స్ట్రిక్ట్ గా పనిచేయడం నచ్చని కొంతమంది సిబ్బంది ఇతరులు కలిసి వారిని ట్రాన్స్ఫర్ చేయించారు. కానీ ఇక్కడి పేద ప్రజలు డాక్టర్ భరత్ కుమార్ సేవలను మండల ప్రజలకు అందే విధంగా మళ్లీ డాక్టర్ రాజపేట మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని, కోరుకుంటున్నారని రేణికుంట ఎంపీటీసీ బొద్దుల మౌనిక, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, దూది వెంకటాపురం ఎంపీటీసీ ఎర్రోళ్ల స్వరూప బాబు, లిఖితపూర్వక వినతిపత్రం ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ ఇవ్వడం జరిగిందని, ఈ కార్యక్రమంలో కన్జ్యూమర్ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ బొద్దుల నగేష్ కుమార్, ఐరేని శ్రీధర్, సట్టు నర్సింలు, పోసుగొండ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికుల రాస్తారోకో

- ప్రభుత్వం స్పందించి వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలి




భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 15(తీన్మార్ న్యూస్):

జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా నేడు 6వ రోజు బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద వంట కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరేటి రాములు ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల కోసం గత 6రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. పేద కార్మికుల పట్ల ప్రభుత్వా నిర్లక్ష్యం సరైంది కాదన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వందల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన ప్రభుత్వం సర్కారీ బడుల్లో పేద విద్యార్థులకు భోజనం పెట్టిన కార్మికులకు చెల్లించాల్సిన బకాయి డబ్బులు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బకాయి బిల్లులు మరియు ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె ఎన్ని రోజులైనా కొనసాగించడానికి ఏఐటీయూసీ సిద్ధంగా ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు అన్నేమైన వెంకటేష్, భారతమ్మ, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిన్న కృష్ణ, ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షురాలు వసంత, బుచ్చమ్మ, అనసూర్య, లక్ష్మీ, స్వప్న, సంధ్య, సామల పద్మ, నిర్మల, అరుణ, వసంత, యాదమ్మ, రాజమ్మ, వాణి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన సిఎల్పి నాయకులు బట్టి విక్రమార్క

- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, జూలై 15(తీన్మార్ న్యూస్):

అమరవీరుల స్థూపానికి సిఎల్పి నాయకులు భట్టి విక్రమార్క తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి శనివారం రోజు నివాళు లర్పించారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతం సందర్భంగా మర్రి నిరంజన్ రెడ్డి శనివారం రోజు గాంధీభవన్లో భట్టి విక్రమార్క కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎల్పీ నాయకులు మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క మండే ఎండలను, వర్షాలను, ప్రతికూల పరిస్థితులను లెక్క చెయ్యకుండా పాదయాత్రకు దారి వెంబడి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని భట్టిని కలుస్తూ సంఘీభావం తెలియచేస్తూ వచ్చారు. మండుటెండలో (1365) కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకుని దిగ్విజయంగా పూర్తి చేసుకొని శనివారం రోజు గాంధీభవన్ కు చెరుకున్నారు. అనంతరం మాజీ పిసిసి అధ్యక్షులు నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తంకుమార్ రెడ్డి, మర్రి నిర్ంజన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీటీసీ రెహన్ జన్మదిన వేడుకలు



రామన్నపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

రామన్నపేట ఎంపీటీసీ ఎండి.రేహన్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాడే వ్యక్తిగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్న ఎంపీటీసీ రెహన్ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోదాసు పృద్విరాజ్, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, సూర్య ప్రభంజనం ఎడిటర్ ఏటేల్లి శ్రీనివాస్, గొలుసుల ప్రసాద్, లంకల ప్రవీణ్, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, వైద్యం సాయి, భూపతి నర్సింహ, బంగ్లా శ్రీను, సాల్వేరు ప్రవీణ్, కేషవాదాసు ఉదయ్, కందుల మణి, గంజి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టు శ్రీనివాస్ కు ఘన సన్మానం

రామన్నపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బంగారు తెలంగాణ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత సూర్య ప్రభంజనం ఎడిటర్ ఏటెల్లి శ్రీనివాస్ ను శనివారం స్థానిక శ్రీ హిందూ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో యాజమాన్యం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ పనకంటి భాస్కరరావు మాట్లాడుతూ కరోనా సమయంలో శ్రీనివాస్ రామన్నపేటలో పోలీస్ చెక్ పోస్ట్ వద్ద చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. పత్రిక రంగంలో ఇంకా ఉన్నతమైన స్థానానికి ఎదగాలని, మరెన్నో రాష్ట్ర స్థాయిలోను కాకుండా జాతీయస్థాయిలో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీదేవి, శ్రీనివాస్, దేవేందర్ రావు, రవికుమార్ సుజాత, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు మోకాళ్ళతో నిరసన



మోటకొండూరు, జూలై 15(తీన్మార్ న్యూస్):

మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ ముందు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె 10 వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్ళతో నిలబడి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జేఏసీ మండల చైర్మన్ కొల్లూరు ఆంజనేయులు, మండల కన్వీనర్ గోసాంగి పరమేశ్వర్, సంయుక్తంగా మాట్లాడుతూ గత పది రోజులుగా గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు విధులను బహిష్కరించి సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వము నుండి ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమని ప్రతిరోజు ఏదో ఒక నిరసన వ్యక్తం చేయడం జరుగుతున్నదని, ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడం కోసం కళ్ళు తెరవాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాలలో పలు వీధులలో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో ఉడవడం బాత్రూములు కడగడం రైతు వేదికలలో ప్రభుత్వ ఆసుపత్రులలో పనులు చేయడం జరుగుతుందని వాటితోటి కార్మికులకు పని భారం పెరిగిందని, అందుకనే కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేయించే విధానం మానుకోవాలని పని చేయించే విధానం కోసం ఈ ప్రభుత్వం తీసుకువచ్చిన 20 26వ జీవోను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు బొట్ల గణేష్, బుగ్గ శ్రీశైలం, బోగారం వీరస్వామి, గంధమాల బిక్షపతి, ఇంద్రాల రామచందర్, ఆదేపు స్వామి, యాదయ్య, నరసింహ, వంగపల్లి బాబు, నాగరాజు, శాతం పాండు, కవిత, అరుణ, రాధ, ఎల్లమ్మ, మార్కమ్మ, యాదమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మండల బిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్గా గంధమల్ల సురేష్






రాజపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా గంధమల్ల సురేష్ ను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి నియమించారు. ఈ నియామక పత్రాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సురేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి కి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పార్టీ బలోపేతం కోసం ఒక సైనికుడిలా శక్తి వంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బెడిదె వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామిరెడ్డి, చింతలపూరీ వెంకట్రామిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు గౌట లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి సర్ట్ తిరుమలేష్, సర్పంచులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కరుణాకర్ రెడ్డి, చెరుకు కనకయ్య, గొడుగు రాజు, జెళ్ల బిక్షపతి, గోపగాని యాదగిరి గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, ఆడెపు శ్రీశైలం, పెరుమాండ్ల కిషన్, ఇంజ నరసయ్య, ఎస్కే కరీం, గజ్జల రాజు, ఎర్ర గోకుల రాజు, సంఘీ ఉపేందర్, మన్నె ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టు శ్రీనివాస్కు ఘన సన్మానం

రామన్నపేట జూలై 15(తీన్మార్ న్యూస్):

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బంగారు తెలంగాణ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత సూర్య ప్రభంజనం ఎడిటర్ ఏటెల్లి శ్రీనివాస్ ను శనివారం స్థానిక వివేకానంద డివైన్ మోడల్ స్కూల్ యాజమాన్యం పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మెన్ తిరుగుడు మమత మల్లికార్జున్ మాట్లాడుతూ శ్రీనివాసు కి ఈ అవార్డు రావడం ఎంతో ఆనందదాయకమైన విషయమని, ఇలాంటి అవార్డులు ఇంకా ఎన్నో అందుకోవాలని కోరారు. కరోనా సమయంలో శ్రీనివాస్ చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ప్రతికా రంగంలో ఇంకా ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ హెడ్మాస్టర్ అస్మా, ఉపాధ్యాయులు మల్లేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, సుధారాణి, సునీత, అనిత, శాంతి, దనమ్మ, లావణ్య, పారిజాత, విజయ, రజిత, రాజేశ్వరి, మమత, గాయత్రి, భార్గవి హరిత, పావని తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయాల నిర్మాణానికి భారీ విరాళం



పెబ్బేరు, జూలై 15(తీన్మార్ న్యూస్):

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో గల చెలిమిల్ల లో నూతనంగా నిర్మిస్తున్న కరెమ్మ,పెద్దమ్మ, కోట మైసమ్మ గుడుల నిర్మాణానికి నేడు చెలిమిల్ల గ్రామస్తుల కోరిక మేరకు విచ్చేసిన వనపర్తి నియోజకవర్గ నేత ఎంపీపీ మేఘారెడ్డి .తన వంతు విరళంగా రూ. 3,00,000/-( మూడు లక్షల) భారీ విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి కౌన్సిలార్ బ్రహ్మం చారి, పెబ్బేరు టౌన్ అధ్యక్షుడు వెంకట్ రాములు, ఘనపూర్ మాజీ జడ్పిటిసి రమేష్ గౌడ్, జిల్లా యువజన రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ లు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, మాజీ డైరెక్టర్ రాములు, పెబ్బేరు టౌన్ యూత్ అధ్యక్షుడు సాయి గౌడ్, రాజా గౌడ్, గంధం అంజి, మాజీ ఎంపీపీ భర్త వెంకట రమణ, సతీష్ కుమార్, తిరుపతన్న, వినయ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



వలిగొండ, జూలై 15(తీన్మార్ న్యూస్):

వలిగొండ మండల కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టులు ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ప్రజా సమస్యలపై ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులు అక్రిడేషన్ లేని కొంతమంది జర్నలిస్టులను కూడా గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు రూపాయి ఆశించకుండా ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం పనిచేస్తున్నందున ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే జర్నలిస్టులందరినీ గుర్తించి ఇళ్ల స్థలాలు హెల్త్ కార్డు, బస్సు పాసులు ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. అక్రిడేషన్ తో కాకుండా నిజాయితీగా వార్తలు రాసి ప్రతిరోజు ప్రజా సమస్యలపై పోరాడే జర్నలిస్టులకు ఐడెంటిటీ కార్డుతో వారి యొక్క విలువలను చూసి ప్రభుత్వం స్పందించి వారికి ఇండ్ల స్థలాలు బస్సు పాసులు ఇవ్వాలని వారు కోరారు. ఈ సమావేశంలో సంగిశెట్టి క్రిస్టఫర్, వడ్డేమాన్ సురేష్, రాగిరు మల్లేష్, గొలనుకొండ బాలరాజు, బల్గూరి వెంకట్ రెడ్డి, దేశి రెడ్డి వెంకట్ రెడ్డి, విజయ్ నరేందర్ రెడ్డి, సౌటా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా అంబేద్కరా! నీవైనా వినవయ్యా మా బాధను



వలిగొండ, జూలై 15(తీన్మార్ న్యూస్) :

వలిగొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమ్మె 10 వ రోజు కు చేరుకుంది వలిగొండ మండల కేంద్రము లో స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమ్మె చేస్తూ వారి యొక్క డిమాండ్లను వివరిస్తూ అయ్యా అంబేద్కరా! స్థానిక పాలకులకు వినిపించని మా బాధలను నీకైనా వినిపిస్తున్నాము నీవైనా మా బాధలను పట్టించుకోని సమస్యలను పరిష్కరించగలవు అని స్థానిక చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ పంచాయతీ జేఏసీ రాష్ట్ర నాయకులు వడ్డేబోయిన వెంకటేశం, తుర్కపల్లి సురేందర్, కొండే నర్సింహ, ఎడవెల్లి ఎలమయ్య, సూరారం మధు, నిల రాజు, పోలేపాక రాజు, కందుల లింగాస్వామి, శ్రీనివాస్, స్వామి , ఎల్లంకి స్వామి, పోలేపాక రాములు, కౌసల్య, మట్టిపెల్లి, లింగస్వామి, దేశపాక అంజయ్య, గంగపురం సురేందర్, పొలేపాక లలిత, రేణుక, ఇక్కుర్తి పుష్ప, బుంగమట్ల శంకరయ్య, మైసోల్ల లక్ష్మయ్య, భారతమ్మ, లింగమ్మ, సుగుణమ్మ, శ్రీరాములు, మల్లయ్య, కందుల ఉప్పలయ్య, రాము, ఉదయ్ వివిధ గ్రామ పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షునిగా ఇంజ నరేష్



రాజాపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

యూత్ కాంగ్రెస్ రాజపేట మండల అధ్యక్షుడుగా ఇంజ నరేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బోనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో ఇంజ నరేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నియామక పత్రాన్ని కోమటిరెడ్డి వెంకటరెడ్డి నుండి ఇంజనరేష్ అందుకున్నట్లు శనివారం తెలిపారు. ఈ నియమకానికి సహకరించిన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి కి, ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బిర్ల ఐలయ్య కి, ఆలేరు నియోజకవర్గం అధ్యక్షుడు గులాలీ నందరాజు కి ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షునితో పాటు రాజపేట మండల అధ్యక్షునిగా ఇంజ నరేష్ కొనసాగనున్నారని తెలిపారు. ఇంజ నరేష్ పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో డిస్టిక్ లెవెల్ యువ ఉత్సవ్-2023

- నెహ్రూ యువ కేంద్ర- ఖమ్మం ఆధ్వర్యంలో యువ ఉత్సవ్







ఖమ్మం జిల్లా ప్రతినిధి, జూలై 15(తీన్మార్ న్యూస్):

నెహ్రూ యువ కేంద్ర-ఖమ్మం ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం నాడు భద్రాచలం గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ (ట్రైబల్ వెల్ఫేర్) కాలేజీ లో విద్యార్థినీ విద్యార్థులకు చిత్రలేఖనం, కవితా రచన, మొబైల్ ఫోటోగ్రఫీ, వక్తృత్వ పోటీలు మరియు సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ లలిత కుమారి, సిఆర్పిఎఫ్ అధికారులు ప్రీత సెకండ్ కమాండెంట్, సింగార్వేల్ డెబిట్ కమాండెంట్, సోంజిత్ భగత్ డిప్యూటీ కమాండెంట్, జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల, ఎకౌంట్స్ ప్రోగ్రాం అధికారి భానుచందర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ, డిస్టిక్ ఎన్ఎస్ఎస్ కన్వీనర్ ఆనంద్ కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ ధనలక్ష్మి ప్రజ్వల యువజన సంఘం అధ్యక్షులు చింతమాల పాపయ్య, వాలంటీర్స్ నునవత్ నరేందర్, నరేష్, పవన్, మధు, నరేందర్, పాల్గొన్నారు. ఎఫికార్, సిఆర్పిఎఫ్, ఐటీడీఏ స్కిల్ అండ్ డెవలప్మెంట్ మరియు ట్రైబల్ వెల్ఫేర్ వంటి పలు రకముల స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సహాయాన్ని అందించిన కళాశాల యాజమాన్యానికి ఎన్వైకె కృతజ్ఞతలు తెలిపారు.

# మాల్‌లో రాఘవేంద్ర హోటల్ ముందు ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరుమృతి

యాచారం, జూలై 15(తీన్మార్ న్యూస్):

యాచారం మండలం, మాల్ ధగ్గర రాఘవేంద్ర హోటల్ ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయంత్రం 7 గంటల సమయం లో ఇద్దరు మృతి చెందారు. హోటల్ ముందు క్రూయిజర్ (ఎపి 22 వై 6757) -బైక్(టిఎస్ 07 హెచ్ వి 7895) డి కొన్న ప్రమాదం లో వడ్ల వీరబ్రహ్మం వయస్సు 45 సంవత్సరాలు రామంతపూర్ హైదరాబాద్ నివాసి, సొంత గ్రామం మలిగిల్ల మహబూబ్ నగర్, నారోజు శల్వచారి వయస్సు (40) సంవత్సరాలు తిరుగండ్లపల్లి గ్రామం, మర్రిగూడ మండలం, నల్గొండ జిల్లా వాసులుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తే అతివేగమే ఈ ప్రమాదానికి కారణంగా తెలుస్తుంది.ఘటన స్థలానికి యాచారం సిఐ సైదయ్య చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సైదయ్య తెలిపారు.



# రాజపేటలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

● నాగిర్తి రాజిరెడ్డి



రాజాపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం రాజపేట మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరగనున్నట్లు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాకిర్తి రాజిరెడ్డి తెలిపారు. శనివారం రాజాపేట లోని అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు చెప్పారు. రాజాపేట మండలంలోని సింగారం గ్రామంలో నిర్వహించే మెగా హెల్త్ క్యాంపును ప్రారంభిస్తారని, మల్లగూడెం గ్రామ నూతన గ్రామ పంచాయతీ భవనమునకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని, అనంతరం రాజపేట మండల కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్ నూతన భవనమునకు శంకుస్థాపన కార్యక్రమాలు వుంటాయని అన్నారు. రాజపేట బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ తప్పకుండా హాజరై పై కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు బెడిదే వీరేశం, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందిల భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామిరెడ్డి, చింతలపూరీ వెంకట్రామిరెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు గౌట లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష, జాల సర్పం గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోకుల జశ్వంత్, కర్ల కరుణాకర్ రెడ్డి, చెరుకు కనకయ్య, గొడుగు రాజు, జెళ్ల బిక్షపతి గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, రాజపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, గుర్రం నరసింహులు, ఆడెపు శ్రీశైలం, పెరుమాండ్ల కిషన్, ఇంజ నరసయ్య, ఎస్కే కరీం, గజ్జల రాజు, ఎర్ర గోకుల రాజు, సంఘీ ఉపేందర్ మన్నె ప్రభాకర్, గంధమల్ల సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# కరపత్రం ఆవిష్కరణ



రాజాపేట, జూలై 15(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండల కేంద్రంలోని మహిమాన్విత, అత్యంత పురాతన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం లో ఈనెల 23వ, తేదీ ఆదివారం రోజు దివ్య కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శనివారం ఆలయ సమీపంలో మొదటగా ఆహ్వాన పత్రికకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు వివరాలు తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి శ్రీదేవి భూదేవి సమేత ఆలయంలో 23వ, తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఉత్సవ విగ్రహములకు ప్రత్యేక పంచామృత అభిషేకాలు అనంతరం స్వామివారి ఎదుర్కోలు ఉదయం 11:15 నిమిషములకు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం మధ్యాహ్నం మహా ప్రసాదా వితరణ సాయంత్రం శ్రీ స్వామివారి ఊరేగింపు పల్లకి సేవ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి జన్మదిన చేసుకోవాలని అనంతరం జరిగే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఆలయ వంశపారంపర్య అర్చక స్వాములు మహంతు సత్యనారాయణ దాస్ వైష్ణవ్, మహంతు రామేశ్వర్ దాస్ వైష్ణవ్ ల ఆధ్వర్యంలో జరగనున్నదని తెలిపారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో ఆడెపు శ్రీశైలం, ఊట్కూరి అశోక్ గౌడ్, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, ఉప్పల రమేష్, ఎర్రగోకుల జస్వంత్, శంకర్, నేస్తం ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యౌషధం కలబంద



కలబంద ఒక రకమైన ఔషధ మొక్కలు.. కలబంద చూడటానికి కొంచెం దట్టాంగా ముళ్ళు స్వభావం కలిగి ఉండి, జిగురులాంటి గుజ్జు పదార్థాంతో నిండి ఉంటుంది. కలబంద మొక్క అన్ని రకాలైనటువంటి భూముల్లో..కుండీల్లో కూడా పెరుగుతుంది. ఈ మొక్కను చాలా సులభంగా పెంచుకోవచ్చు. దీని నిర్వాహణ కూడా సులభమే..ఇది పొడవు తక్కువగా ఉంటుంది కాబటి గాలిలో ఉన్న తేమను పీల్చుకొనే జీవించే గుణం కలిగి ఉంటుంది. వేసవిలో దీనికి పూలు పూస్తాయి.

**లక్షణాలు..**

స్టోలాన్ ఉపవాయుగత కాండం గల బహువార్షిక గుల్మము. రసయుతమైన కంటక ఉపాంతంతో కత్తి ఆకారంలో నున్న సరళ పత్రాలు. అగ్రస్థ అనిశ్చిత విన్యాసంలో అమరిన ఎరుపు లేదా పసుపు రంగుతో కూడిన ఆకుపచ్చ పుష్పాలు. కక్షా విదారక ఫలాలు.

**ఆప్టికల్ లక్షణం...**

నీరు లభించని కాలంలో కలబంద ఆకుల్లో ఉన్న క్లోరోఫిల్ (%జప్త్రశ్రీశీతీశీజూప్త్రఎఅశ్రీశ్రీ%) నాశనమయ్యి రోడోక్సాన్థిన్ (%=ప్త్రశీసశీఇఖత్ప్త్రఱఅ%) అనే ఎర్రటి పిగ్మెంట్ అభివృద్ధి చెందుతుంది. ఫలితంగా ఆకులు ఎర్రగా మారతాయి. నీరు లభించినప్పుడు క్లోరోఫిల్ అభివృద్ధి చెంది మరలా ఆకుపచ్చగా మారుతుంది. ఇంచుమించు అన్ని కలబంద జాతుల్లో ఈ లక్షణం ఉంటుంది. ఈ లక్షణాన్ని శాస్త్రీయ పరిభాషలో ఆప్టికల్ ప్రాపర్టీ (%ూజూఞఖ్రశ్రీ ్రాతీశీజూవతీఎ%) అని అంటారు.

**ఉపయోగాలు...**

దీనిని కాస్మోటిక్స్ లోను, ఆయుర్వేద వైద్య విధానాల్లోను విరివిగా వాడుతున్నారు.

దీనితో లోషన్లు, యోగర్ట్స్ క్రీంలు, పానకాలు తయారు



చేస్తున్నారు.

జీర్ణశక్తిని పెంపొందించుకోడానికి, గుండె మంటని తగ్గించుకునేందుకు, అజీర్తివల్ల ఏర్పడే వ్యాధులు అరికట్టడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది.

కలబంద గుజ్జుని రోజ్‌వాటర్‌లో కలిపి శరీరానికి పూస్తే, శరీరంలోని మృత కణాలుపోతాయి. శరీరం కాలిన చోట కలబంద రసాన్ని వాడితే పూర్తి ప్రయోజనం చేకూరుతుంది.

ఉదయాన్నే పరగడుపున కల బంద ఆకుని తింటే, కడుపులో ఉన్న అన్ని రకాల వ్యాధుల్ని మటుమాయం చేస్తుంది. అలాగే సాధారణ వినియోగంలోకి వస్తే, కలబంద ఆకుల రసంలో కొబ్బరినీటిని కలిపి శరీరంలో ఉండే నల్లని భాగాలలో రాస్తూ వుంటే నల్ల మచ్చలుగానీ, మూలల్లో ఏర్పడిన నలుపుగానీ వెంటనే పోయి శరీర కాంతి పెరుగుతుంది.

కలబంద నోటి పరిశుభ్రతను మెరుగుపరుస్తుంది, పంటి మీద చేరే కల్మషం తగ్గిస్తుంది. దీని పై భారతదేశంలో చేసిన 2017 అధ్యయనం ప్రకారం, కలబంద టూత్‌పేస్ట్‌ను ఉపయోగించిన వ్యక్తులు ఎటువంటి ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోకుండా మెరుగైన నోటి ఆరోగ్యాన్ని పొందారు.

కలబందలో అలోయిన్ అనే రసాయనిక పదార్థం ఉంది. అలోయిన్ నందు

తాజా కలబంద గుజ్జు కీళ్ళనొప్పులు తగ్గించడానికి చాలా ఉపయోగపడుతుంది.

జుట్టు సంరక్షణలో కూడా కలబంద తోడ్పడుతుంది. జుట్టు లోని చుండ్రు ని నివారిస్తుంది, జుట్టు నల్లగా మెరిపిసిపిఎందుకు దోహదపడనుంది. కలబంద ను కండీషనర్ లాగా కూడా ఉపయోగించవచ్చు.

ఎండా కాలంలో కమిలిన చర్మాన్ని మెరుగు పరచడానికి / సన్ ట్యాన్ నివారణకు కలబంద బాగా పనిచేస్తుంది.

**పెంచుకొనే విధానం...**

ఈ కలబంద మొక్కకు ముఖ్యంగా కావల్సిందే తగినటువంటి సూర్యరశ్మి. రోజంతా ఎండలో ఉన్నాకూడా మొక్కకు ఎటువంటి ఇబ్బంది కలగదు. నేలమీదైనా, కుండీలోనైనా బాగా పెరుగుతుంది.

అప్పుడప్పుడు ఈ మొక్కకు నీళ్ళు పోస్తే సరిపోతుంది.

దీనిని పెంచుకోవాలనుకొనే వారు జూన్, జూలైలో నాటుకొంటే బాగా పెరుగుతుంది. వేరు పిలకలు, కొమ్మ కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చెందుతుంది. అలాగే ఈ మొక్కకు సాధారణ ఎరువు సరిపోతుంది.

అన్నిరకాల జాగ్రత్తలు తీసుకొంటున్న మొక్క పసుపు వర్ణంలోనికి మారితే అప్పుడు నీళ్ళు ఎక్కువ అవుతున్నట్టు గమనించి జాగ్రత్తపడాలి. తగినంత నీరు మాత్రమే పోయాలి.

శీతాకాలంలో ఈ మొక్కను అవుట్ డోర్ లో పెట్టుకోవడం కంటే ఇన్ డోర్ లో పెట్టుకోవడమే మంచిది. లేకుంటే మొక్కకు ఎక్కువ తేమ అంది మొక్క పెరగకుండా చేస్తుంది.

**చర్మ సౌందర్యం కొరకు..**

కలబంద రసంలో ముల్తాని మట్టి లేదా చందనం పౌడర్ కలిపి ముఖంపై లేదా చర్మంపై పూస్తే చర్మంలోనున్న మృతకణాలు మటుమాయం చేస్తుంది.

కలబంద గుజ్జు ముఖ వర్చస్సును పెంపొందించటంలో కీలక పాత్ర పోషిస్తుంది. కలబంద గుజ్జులో మోతాదుకు సరిపడా పుసుపు జోడించి ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తరువాత చల్లటి నీటితో శుభ్రం చేసుకుంటే, ముఖం పై పేరుకున్నమురికి తొలగిపోయి కొత్త రూపును సంతరించుకుంటుంది.

**సన్ ట్యాన్ రిమూవల్ ప్యాక్..**

సహజమైన చర్మపు మెరుపును పోగొట్టి రంగు తగ్గిస్తుంది ట్యాన్. అలోవెరా జెల్‌లో కొన్ని చుక్కల నిమ్మరసం కలిపి ముఖం, మెడ మీద రాసుకోవాలి. పావుగంట తరువాత గోరువెచ్చని నీళ్లతో కడిగేస్తే ముఖం వెలుగును సంతరించుకుంటుంది.

**పిగ్మెంటేషన్ తొలగాలంటే..**

ముఖ చర్మము మీద చోటుచేసుకునే మచ్చలను తొలగించాలంటే అలోవెరా జెల్‌లో రోజ్ వాటర్ కలిపి ముఖంపై రాయాలి. బాగా ఆరాక వేళ్లతో వలయాకారంలో రుద్దుతూ కడిగేయాలి. ఈ ప్యాక్‌ను వారానికోసారి క్రమం తప్పక వేసుకుంటే పిగ్మెంటేషన్, వయసు, మొటిమల వల్ల ఏర్పడిన మచ్చలు పోతాయి.

**ఆయిలీ స్కిన్ ఉంటే...**

కలబంద ఆకుల్లో ముళ్ల కొసలను కత్తిరించి మిగతా ఆకును ముక్కలుగా కోసి నీళ్లలో ఉడికించి గుజ్జలా చేయాలి. ఈ గుజ్జులో తేనె కలిపి ముఖానికి రాసి 20 నిమిషాలయ్యాక కడిగేయాలి. ఇలా వారానికి ఒకసారి చేస్తే చర్మంపై జిడ్డు పోయి ప్రకాశవంతంగా తయారవుతుంది.

**సున్నితమైన చర్మానికి...**

అలోవెరా జెల్, కీరా రసం, పెరుగు, రోజ్ నూనెను కలిపి ముఖం, మెడపై రాయాలి. పావుగంట తరువాత చల్లటి నీటితో కడిగేయాలి. చర్మంపై ర్యాష్, మురికి వదిలించటంలో ఈ ప్యాక్ అద్భుతంగా పనిచేస్తుంది.

**పొడి చర్మానికి...**

అలోవెరా జెల్, కాటేజ్ చీజ్, ఖర్జూరం, కీర దోస రసాలని మిక్సీలో వేసి గ్రైండ్ చేయాలి. దీనికి నిమ్మ రసం కలిపి ముఖానికి రాసి అరగంట తరువాత కడిగేయాలి. పొడిబారిన చర్మం మృదుత్వాన్ని సంతరించుకోవాలంటే ఈ ప్యాక్ వారానికోసారి వేసుకోవాలి.

**డిటాక్సిఫికేషన్ ఫేస్‌ప్యాక్..**

చర్మం తక్షణ మెరుపు సంతరించుకోవాలంటే అలోవెరా జెల్, మామిడి గుజ్జు, నిమ్మరసం కలిపి ప్యాక్ వేసుకోయాలి. 20 నిమిషాలాగి కడిగేస్తే చర్మం కాంతులీనుతుంది.





**అలోవెరా స్క్రబ్..**

చర్మపు మృతకణాలు తొలిగి కోమలంగా తయారవ్వాలంటే అలోవెరా జెల్, కీర దోస ముక్కలను కలిపి గుజ్జుగా చేసి ఇందులో ఓట్‌మీల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని ఐదు నిమిషాలపాటు చేతి వేళ్లను గుండ్రంగా తిప్పుతూ ముఖం మీద మర్దనా చేయాలి. పది నిమిషాల తరువాత నీళ్లతో కడిగేయాలి. ఈ ప్యాక్‌లను ఎక్కువ మొత్తంలో తయారుచేసి గాలి చొరబడని డబ్బాల్లో నింపి ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవచ్చు. ఇంట్లోనే అలోవెరా జెల్ ప్యాక్స్ తయారుచేసుకోవటం వల్ల బ్యూటీపార్లర్ ఖర్చు తగ్గటంతోపాటు దుష్ప్రభావాలు లేని సౌందర్యం సొంతమవుతుంది.

**నల్ల, తెల్ల మచ్చలు ఉంటే ..**

కలబందని ఒక టేబుల్ స్పూన్ నిమ్మ రసంతో కలిపి ముఖం మీద ఎక్కడైతే తెల్ల, నల్ల మచ్చలు ఏర్పడ్డాయో అక్కడ అప్లై చేయడం వలన మంచి ఫలితాలు . ఇలా చేయడం ముఖం మీద ఏర్పడిన రంధ్రాలు,మొటిమలు,తెల్ల, నల్ల మచ్చలను తొలగిస్తుంది.

**దంత క్షయ నివారిణిగా..**

నోటిలో దంతక్షయానికి కారణమయ్యే బ్యాక్టీరియాను నిర్మూలించటంలో కలబంద జెల్ ప్రభావవంతంగా పనిచేస్తుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. సాధారణ టూత్‌పేస్ట్‌లు కనబర్చే సామర్థ్యం కంటే కలబంద జెల్ రెండింతలు ఎక్కువగా సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆ అధ్యయనాల ద్వారా తెలుస్తోంది. పిప్పిపళ్లకు, దంతక్షయానికి కారణమయ్యే బ్యాక్టీరియాను నివారించటంలో కలబంద కీలకంగా పనిచేస్తుంది. సున్నితమైన దంతాలు ఉన్నవారు కలబంద జెల్‌తో తయారైన పేస్టులతో పళ్లు తోముకుంటే దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి. అదే విధంగా కలబంద గుజ్జు మధుమేహం, కీళ్లనొప్పులు, జీర్ణకోశ, స్త్రీ సంబంధమైన వ్యాధులకు దివ్యౌషధంగా పనిచేస్తుంది. ఈజిప్టు రాణి క్లియోపాత్ర తన చర్మాన్ని మృదువుగా, అందంగా ఉంచుకునేందుకు ఆ కాలంలోనే కలబందను వాడినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. దాన్నలా పక్కనబెడితే.....కలబంద గుజ్జుతో తయారైన జ్యూస్‌ను తాగటం వల్ల సుదీర్ఘకాలం ఎలాంటి అనారోగ్యాలు దరిచేరకుండా ఆరోగ్యంగా ఉండవచ్చు. ఈ జ్యూస్‌లో 15 రకాల పోషక పదార్థాలు మిళితమై మంచి శక్తిని ఇస్తాయి.

**కలబంద నూనె..**

కలబంద నూనె వల్ల జుట్టు రాలటం, వెంద్రుకలు తెల్లబడటం, ఎఱ్ఱబడటం, చుండ్రు, ఇంకా తలలో వచ్చే అనేక కురుపులు, దురద వంటి సమస్యలు పోవటమే కాకుండా ఎప్పటికి రావు.

**తయారూ విధానం..**

కలబంద గుజ్జు పావు కిలో తీలుకోవాలి.

కొబ్బరి నూనె పావు కిలో తీసుకోవాలి.

కలబంద మట్టను తీసుకుని, దానిని చీల్చి లోపల వున్న గుజ్జును గీరాలి, ముద్దలుగా వేయవద్దు, గీరితె సాగుతూ వస్తుంది.

ఒక బాండిలో కొబ్బరి నూనెను పో సి, అందులో, ఈ కలబంద గుజ్జును వేసి బాగా నూనెలో కలిసిపోయెటట్టు కలపాలి, బాండి పొయ్యి మీద పెట్టి సన్నని సెగ పెట్టి, కలుపుతూ వుండాలి అడుగు అంటకుండ, నీరు అంతా ఆవిరి ఆయిపోయి నూనె మాత్రమే మిగులుతుంది.

దించెముందు మర్వం లేక ధవనం వేసి కలపాలి, వాసనకు మాత్రమే, వెయ్యక పోయిన పరవాలేదు .

ఈ నూనెను రోజు గోరువెచ్చగా చేసి తలలో కుదుళ్ళకు వ్రాసి బాగా మర్దన చేయాలి .%ళి13రి

%కలబందతో ఆయుర్వేదం

కలబంద (ఆలోవీర) తో ఆయుర్వేదం

కలబంద గుజ్జును చెక్కెరతో కలిపి సేవించడము గాని, రసాన్ని తీసి కలకండతో సేవించిన గాని శరీరానికి చల్లదనాన్ని, ఆరోగ్యాన్ని పొందవచ్చు.

కలబంద రసం, పాలు, నీళ్ళతో కలిపి సేవిస్తే, సెగ రోగం, గనేరియా మెహ వ్యాధులు ఉపశామిస్తాయి.

కలబంద గుజ్జును ఉడికించి వాపులు, గడ్డల పై కడితే తగ్గి పోతాయి.

కలబంద రసం లేదా వేరును పసుపుతో నూరి లేపనము చేసిన స్థానవాపు తగ్గి పోతుంది.

కలబంద రసాన్ని పసుపుతో కలిపి సేవిస్తే లివర్, స్ప్లీన్ వ్యాధులు ఉపశామిస్తాయి.

కాలిన పుండ్లపై కలబంద ఆకులను వేడిచేసి రసమును పిండిన బాధ తగ్గటమే కాక వ్రణాలు త్వరగా మానిపోతాయి.

రోజు ఉదయం సాయంత్రం 1 1/2 అంగుళాల కలబంద ముక్కను భుజించిన చిరకాలంగా నున్న మలబద్దకము తగ్గిపోతుంది.

కలబంద రసం నిత్యం సేవించుచుండిన స్థౌల్యము తగ్గుతుంది.

కలబంద రసాన్ని లేపనము చేసిన అన్ని రకములయిన చర్మ వ్యాధులు, సూర్య తాపము వలన, %ఞ-=ూ%  వలన ఏర్పడు చర్మ రోగాములతో సహా ఉపశామిస్తె.

చర్మ సౌందర్యానికి, ముకములో స్నిగ్దత్వాన్ని కలిగించడానికి కలబందను ప్యాకులలోను, వివిధ ముకలేపనాలలో ఉపయోగించటమే కాక, దీని గుజ్జును కూడా అంటించవచ్చు.

కఫా వ్యాదులలో కలబంద రసాన్ని పసుపులో కలిపి ఎదురురొమ్ముపై రుద్దిన ఉపశమనం కలుగుతుంది.



పంటి నొప్పి, పండ్లు కదులుట యందు కలబంద రసముతో చిగుల్లపై రుద్ధటము గాని, కలబంద ఆకు ముక్కను నములుట గాని చేయాలి.

దగ్గు నివారణకై 1 స్పూన్, మిరియాలు 1/4 స్పూన్, శొంటి 1/4 స్పూన్, తేనెలో కలిపి సేవించాలి.

కడుపు నొప్పి లోను, కడుపులో గ్యాస్ ఏర్పడినపుడు, గోధుమ పిండి, కలబంద గుజ్జు పై వాము, సైంధవ లవణము, జీలకర్ర కలిపి చపాతీలు చేసుకుని భుజించాలి.

అర్శ మొలల యందు 10 నుండి 30 గ్రాముల కలబంద రసం తాగిస్తూ, కలబంద గుజ్జు పసుపు కలిపి అర్శమొలల పై లేపనము చేయాలి.

చెవి పోటు యందు కొంచెము వేడి చేసి పిండిన కలబంద ఆకు రసాన్ని 1,2 చుక్కలు చెవిలో వేయాలి.

కండ్ల కలక యందు కలబంద ఆకు గుజ్జు కండ్లపై వేసి కట్టాలి.

ఎండాకాలము వడదెబ్బలో కలబంద రససేవనం గ్లుకోస్ వలె పనిచేస్తుంది.

కలబంద గుజ్జును నీళ్ళల్లో బాగా కడిగిన తరువాత మాత్రమే లోపలికి గాని బయటకు గాని తీసుకోవాలి.



# కొబ్బరిపాల టీతో ఆరోగ్యం





కొబ్బరి పాలతో చేసే టీ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.. ఈ టీని తయారు చేసే విధానం ఏమిటో తెలుసుకుందాం.

టీలో ఎన్నో వైరైటీలు ఉన్నాయి. మిల్క్ టీ, లెమన్ టీ, గ్రీన్ టీ , బ్లాక్ టీని వీటి గురించి మనకు తెలుసు. ఇంట్లో తయారు చేసుకుంటాం. లేదంటే టీ స్టాల్‌కి వెళ్లి తాగుతాం. కానీ మీరెప్పుడైనా కొబ్బరి పాల టీ తాగారా? మీకు దీని గురించి తెలియకుంటే.. మేం చెబుతాం. ఖచ్చితంగా ఒకసారి తాగి చూడండి. ఆ తర్వాత పదే పదే తాగుతారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. మిల్క్ టీ కంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది. సాధారణంగానే కొబ్బరి పాలు చాలా ఆరోగ్యకరమైనవి. అందువల్ల వాటితో టీ తయారు చేసి తాగితే ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదు. ఎండాకాలంలో కొబ్బరి నీళ్లు తాగడం చాలా ఆరోగ్యకరం. ఇది శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. డీహైడ్రేషన్ సమస్యను తగ్గిస్తుంది. మరి కొబ్బరి పాలతో చేసే టీ వల్ల ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో.. ఈ టీని తయారు చేసే విధానం ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం.

### కొబ్బరి పాల టీ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు:

ప్రెస్‌వైర్ 18.కామ్‌లో ప్రచురించబడిన ఒక నివేదిక ప్రకారం.. కొబ్బరి పాలను గ్రీన్ లేదా బ్లాక్ టీతో కలిపి తయారు చేసిన కెఫిన్ కలిగిన పానీయమే కొబ్బరి టీ. కొబ్బరిని ఎక్కువగా పండించే ఉష్ణమండల ప్రాంతాలలో నివసించే ప్రజలు ఈ పానీయాన్ని తయారు చేస్తారు. కొబ్బరి పాలలో సంతృప్త కొవ్వు పుష్కలంగా ఉంటుంది. ఇందులో లారిక్ యాసిడ్, మెగ్నీషియం, ఐరన్, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ మొదలైనవి అధిక స్థాయిలో ఉంటాయి. అందువల్ల కొబ్బరి టీ తాగితే ఆరోగ్యానికి మంచిది.



### మాంసానికి బదులుగా ఇవి తింటే గుండె జబ్బులు దూరం.. తెలుసుకోండి

మీరు కొబ్బరి పాల టీకి గ్రీన్ టీ బ్యాగ్‌లను కలిపినప్పుడు.. అందులో పాలీఫెనోలిక్ సమ్మేళనాలు, ఇతర క్రియాశీల పదార్థాలు కూడా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయి. ఆయుర్వేదంలో కొబ్బరి పాలను ఎన్నో పోషక విలువలు కలిగినవిగా పరిగణిస్తారు. ఇందులో హైపర్లిపిడెమిక్‌ను సమతుల్యం చేసే మూలకాలు ఉంటాయి. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు. యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. అందువల్ల ఇది చర్మానికి మేలు చేస్తుంది. చర్మం నిగారింపును సంతరించుకుంటుంది. కొబ్బరి టీ తాగితే యవ్వనం పెరుగుతుంది. దీర్ఘకాలం పాటు అందాన్ని కాపాడుతుంది. మీరు ఒకవేళ బరువు తగ్గాలని భావిస్తుంటే.. కొబ్బరి పాల టీ తాగండి. కొబ్బరి నీళ్లలాగే ఈ టీ కూడా బరువు తగ్గడంలో దోహదపడుతుంది. బరువు పెరగడానికి కారణమయ్యే కొవ్వును నాశనం చేసే గుణాలు కొబ్బరిలో పుష్కలంగా ఉన్నాయి. అలాగే ఇందులో ఉండే క్యాలరీలు కూడా చాలా తక్కువ. నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గడానికి ఇది సాయపడుతుంది.

ఒక పరిశోధన ప్రకారం.. కొబ్బరిలో ఉండే హెచ్‌డిఎల్ కొలెస్ట్రాల్, లారిక్ యాసిడ్‌లు అధిక రక్తపోటు, కరోనరీ హార్ట్ డిసీజ్ నుండి మిమ్మల్ని రక్షిస్తాయి. అందుకే కొబ్బరి పాలు టీ తాగడం వల్ల గుండె ఆరోగ్యం




మెరుగుపడుతుంది.

కొబ్బరి పాల టీ రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. కరోనా సమయంలో చాలా మంది నిపుణులు కరోనావైరస్ నుంచి రక్షణ పొందడానికి కొబ్బరి నీళ్ళు తాగాలని సూచించారు. కొబ్బరి పాలతో చేసిన టీ తాగడం ద్వారా కూడా మీరు రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

### కొబ్బరి పాల టీ తయారీ విధానం:

కొబ్బరి పాల టీ తయారీ కోసం మీకు 3 గ్రీన్ టీ బ్యాగ్‌లు, 1 కప్పు కొబ్బరి పాలు, 4 కప్పుల నీరు, 2 టేబుల్ స్పూన్ల క్రీమ్, వైట్ లేదా బ్రౌన్ షుగర్ అవసరం అవుతాయి. ముందుగా టీ పాట్‌లో 4 కప్పుల నీటిని మరిగించండి. అందులో గ్రీన్ టీ బ్యాగ్స్ వేయండి. ఇప్పుడు ఒక కప్పు కొబ్బరి పాలు, మీగడ వేసి బాగా మరిగించాలి. ఆ తర్వాత కాసేపటికి గ్రీన్ టీ బ్యాగ్‌లను తొలగించండి. అనంతరం మీ రుచికి తగ్గట్టుగా చక్కెరను వేసి.. బాగా కలపండి. అంతే.. టేస్టీ అండ్ హెల్తీ.. కోకోనట్ మిల్క్ టీ రెడీ. ఈ టీని రెగ్యులర్‌తా తాగడం వల్ల మీ ఆరోగ్యం ఎంతో మెరుపడుతుంది.




# మరో జాక్ పాట్ కొట్టేసిన శ్రీ లీల..?

తెలుగు సినిమాఇండస్ట్రీ లోకి ప్రతి సంవత్సరం చాలా మంది నటీమణులు వస్తున్నారు. కానీ వారిలో కొంత మంది మాత్రమే సూపర్ క్రేజ్ ను అతి తక్కువ కాలంలో సంపాదించుకొని చాలా తక్కువ సమయం లోనే స్టార్ హీరోయిన్ స్థానానికి చేరిపోతూ ఉంటారు. అలా నటించిన తక్కువ సినిమాలతోనే స్టార్ హీరోయిన్ స్థానానికి ఎదిగిపోయిన ముద్దుగుమ్మలలో మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ మోస్ట్ టాలెంటెడ్ బ్యూటీశ్రీ లీల ఒకరు. ఈనటి పెళ్లి సందడి మూవీ తో తెలుగు సినిమాఇండస్ట్రీ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపును సంపాదించుకుంది. పోయిన సంవత్సరం ధమాకా మూవీ తో ఈనటి కమర్షియల్ గా విజయాన్ని బాక్స్ ఆఫీస్ దగ్గర సొంతం చేసుకుంది. ఇకపోతే ప్రస్తుతం ఈ నటి చేతిలో అరడజన్‌కు పైగా సినిమాలు ఉన్నాయి. అందులో కొన్ని భారీ క్రేజ్ ఉన్న సినిమాలు కూడా ఉన్నాయి. ఇకపోతే ఈ నటి కి మరో క్రేజీ మూవీ లో అవకాశం దక్కినట్లు తెలుస్తోంది. అసలు విషయం లోకి వెళితే ... కొంత కాలం క్రితం వెంకి కుడుముల నితిన్ హీరోగా రష్మిక మందన హీరోయిన్ గా ఓ మూవీ ని రూపొందించబోతున్నట్లు అధికారికంగా ప్రకటించిన విషయం మన అందరికీ తెలిసిందే. ఇది ఇలా ఉంటే ఈ మూవీ షూటింగ్ ప్రారంభానికి ముందు రష్మిక ఇతర మూవీ లతో ఫుల్ బిజీగా ఉండడం వల్ల ఈ మూవీ నుంచి తప్పుకున్నట్లు తెలుస్తోంది. దానితో ఈ మూవీ మేకర్స్ రష్మిక స్థానంలో శ్రీ లీల ను హీరోయిన్ గా తీసుకోవడానికి సంప్రదింపులను జరుపుతున్నట్లు ... ఆల్మోస్ట్ ఈ ముద్దుగుమ్మనే ఈ సినిమాలో హీరోయిన్ గా నటించే అవకాశం ఉన్నట్లు ఒక వార్త వైరల్ అవుతుంది. ఇకపోతే ప్రస్తుతం శ్రీ లీల ... నితిన్ హీరోగా వక్కంతం వంశీ దర్శకత్వంలో రూపొందుతున్న ఓ సినిమాలో కూడా హీరోయిన్ గా నటిస్తోంది.

# హత్య చేసింది ఎవరు?

'బిచ్చగాడు-2' మూవీతో ఇటీవల సూపర్ హిట్ అందుకున్న తమిళ కథానాయకుడు విజయ్ అంటోని 'హత్య' అనే మరో సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అవుతున్నారు. సరికొత్త ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో విజయ్ ఆంటోని డిటెక్టివ్ పాత్రలో కనిపించనున్నారు. రితికా సింగ్, మీనాక్షి చౌదరిలు హీరోయిన్లుగా నటించారు. ఇటీవల రిలీజ్ చేసిన ట్రైలర్‌కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ మూవీకి సంబంధించి మరో అప్డేట్ ఇచ్చారు మేకర్లు. ఈ సినిమాను తెలుగులో భారీ ఎత్తున రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల హక్కులను సురేష్ ప్రొడక్షన్స్, ఏసియన్ సినిమాస్ సొంతం చేసు కున్నాయి. ఈ రెండు డిస్ట్రిబ్యూషన్ సంస్థలు కలిసి ఈ సినిమాను ఈనెల 21న భారీ స్థాయిలోరిలీజ్ చేయ బోతున్నాయి. రీసెంట్‌గా ఈ మూవీ నుంచి రిలీజ్ చేసిన 'ఎవరు నువ్వు?..' అంటూ సాగే లిరికల్ వీడియోకు మంచి రెస్పాన్స్ వచ్చింది. బాలాజీ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో విజయ్ ఆంటోని కంప్లీట్ మేకోవర్‌తో, సరికొత్త లుక్‌లో కనిపించనున్నారు. లోటస్ పిక్చర్స్‌తో కలిసి ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ ఈ మూవీని నిర్మించింది. కమల్ బోరా, జి.ధనుంజయన్, ప్రదీప్ బి, పంకజ్ బోరా, విక్రమ్ కుమార్, తాన్ శ్రీ దొరైసింగం పిళ్లై, సిద్ధార్థ్ శంకర్, ఆర్‌వివిస్ అశోక్ కుమార్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. మురళీ శర్మ, జాన్ విజయ్, రాధిక శరత్‌కుమార్, సిద్ధార్థ్ శంకర్, అర్జున్ చిదంబరం, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. శివకుమార్ విజయన్ సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, ఆర్కే సెల్వ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



# తొలిసారి తెలుగులో పాట పాడిన విశాల్

హీరో విశాల్ తాజాగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'మార్క్ ఆంటోనీ'. హై వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో విశాల్‌కి జోడీగా రీతూవర్మ నటిస్తోంది. ఎస్.జె.సూర్య, సునీల్, సెల్వ రాఘవన్ ఇతర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వంలో ఎస్.వినోద్ కుమార్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ప్రస్తుతం చివరి దశ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని వినాయక చవితి పండుగను పురస్కరించుకుని సెప్టెంబర్ 15న విడుదల చేయబోతున్నట్లుగా ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజాగా ఈ సినిమా నుంచి విశాల్ ఆలపించిన 'అదరద..' సాంగ్ ప్రోమోని మేకర్స్ రిలీజ్ చేశారు. 'అదరద గుండె అదరద మావా.. బెదరగ బెంగ మొదలవదా..' అంటూ సాగేఈ పాటను విశాల్ ఫుల్ ఎనర్జీతో పాడారు. దీంతో ఈ ప్రోమో క్షణాల్లో వైరల్‌గా మారింది. విశాల్ పాడిన ఈ సాంగ్ ఈ సినిమాలో హైలైట్ కావడం ఓ విశేషమైతే, ఆయన తెలుగులో తొలిసారి పాట పాడటం మరో విశేషం. ఇటీవల రిలీజైన ఈ మూవీ టీజర్‌కి సైతం అద్భుతమైన స్పందన లభించింది. విశాల్ ఇందులో సరికొత్తగా కనిపించారు. విశాల్ లుక్, ఎస్.జె.సూర్య కామెడి టైమింగ్ ఈ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. టైమ్ ట్రావెల్ థీమ్ చుట్టూ తిరిగే కథ. భారీ యాక్షన్ సన్నివేశాలు, సైన్స్ ఫిక్షన్ అంశాలతో ఈ చిత్రం ఆద్యంతం అందరినీ అలరించనుంది అని చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాష్ కుమార్, ఫైట్స్: పీటర్ హెయిన్స్, దిలీప్ సుబ్బరాయన్, కనల్ కణ్ణన్, దినేష్ సుబ్బరాయన్, డి.ఓ.పి: అభినందన్ రామానుజం, ఎడిటర్: విజయ్ వేలుకుట్టి.



# "బేబీ" కి ఊహించని ఓపెనింగ్స్.!

ఇపుడు ఉన్న టైం అండ్ ట్రెండ్ లో అయితే ఓ చిన్న సినిమాకి మంచి అటెన్షన్ వచ్చి మంచి వసూళ్లు రిజిస్టర్ అవ్వడం అనేది చాలా పెద్ద అంశం. అలా లేటెస్ట్ గా చాలా వరకు పెద్దగా స్టార్ కాస్ట్ ఏది లేకుండానే వచ్చిన లేటెస్ట్ సినిమానే 'బేబీ'.దర్శకుడు సాయి రాజేష్ తెరకెక్కించిన ఈ చిత్రం లో విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా నటించగా యూట్యూబ్ నుంచి సినిమాల్లోకి వచ్చి ఫేమస్ అవుతున్న యంగ్ హీరోయిన్ వైష్ణవి చైతన్య అయితే నటించింది.కాగా ఈ చిత్రంపై నమ్మకంతో అయితే అయితే ముందే ప్రీమియర్ షోస్ వేసి హిట్ టాక్ తెచ్చుకున్న మేకర్స్ ఇక నిన్న శుక్రవారం మొత్తం రిలీజ్ చేసి మొదటి రోజు వరల్డ్ వైడ్ ఉహించని ఓపెనింగ్స్ అందుకున్నట్టుగా ట్రేడ్ వర్గాలు చెప్తున్నారు.అయితే ఈ చిత్రం మొదటి రోజు ఏకంగా 7 కోట్ల దగ్గర మేర గ్రాస్ ని కొల్లగొట్టినట్టుగా తెలుస్తుంది. ఇది అయితే ఈ చిత్రానికి నిజంగా చాలా పెద్ద నెంబర్ అనే చెప్పాలి. మేజర్ గా తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా ఒక్కసారిగా ఊపందుకుంది. దీనితో చాలా మంది 3 కోట్లు అలా రావచ్చు అనుకున్నారు కానీ ఈ చిత్రానికి అనూహ్యంగా 7 కోట్ల దగ్గర వసూళ్లు వచ్చేసాయి. దీనితో మరోసారి యూత్ ఈ సినిమాకి పెద్ద హిట్ చేసేలా ఉన్నారని చెప్పాలి. మరి ఫైనల్ రన్ లో ఐతే ఎక్కడివరకు ఈ చిత్రం వెళ్లి ఆగుతుంది అనేది కూడా చాలా మందిలో ఆసక్తి నెలకొంది.



PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM